
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 12 జూలై 2026



# కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన బాణా నాగేశ్వర్ రెడ్డి

- 15 సిక్సర్లు 9 ఫోర్లు 161 పరుగులు
- అనంతపురం జిల్లా జట్టు ఘనవిజయం
- రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టుపైసిక్సర్ల వర్షం



అనంతపురం, జూలై 11 (అనంత ప్రభ)
ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలో జరుగుతున్న సీనియర్స్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలలో శనివారం అనంతపురం జిల్లా జట్టు ఘన విజయం సాధించింది

అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి విజయనగరంలో ఈరోజుశనివారం జరిగిన మ్యాచ్ రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు అనంతపురం జిల్లా సీనియర్ జట్ల మధ్య పోటీ జరిగింది పోటీల్లోసీనియర్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీల్లో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టుపైమెరుపు సెంచరీ తో పాటు 161 పరుగులు సాధించారు అందులో 15 సిక్సర్లు 9 ఫోర్లు తో అద్భుతంగా రాణించారు మచ్చ దత్తారెడ్డి కేవలం 106 బాల్స్ లో15 సిక్సర్లతోఏడు 9ఫోర్ లతో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు గ్రౌండ్ నలుమూలల ఫోర్లుసిక్సర్ల వర్షం కురిపించారు గ్రౌండ్ నలుమూలల సౌత్ జోన్ బౌలర్లపైవిరుచుకుపడ్డారు టాస్ గెలిచిన అనంతపురం జట్టు మొదట బ్యాటింగ్ ఎన్నుకుంది 50 ఓవర్లలో 417 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది తర్వాత బ్యాటింగ్ చేసిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు కేవలం 323 పరుగులు చేసి ఆరు వికెట్లు కోల్పోయింది అనంతపురం జిల్లా జట్టు రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు పై 94 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయనగరంలోని ఆంధ్ర క్రికెట్ సంఘంనార్త్ జోన్ క్రికెట్ అకాడమీ నందు జరుగుతున్న సీనియర్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీల్లో సౌత్ జోన్ అనంతపురం జిల్లా సీనియర్ జట్టు చెలరేగి ఆడింది సౌత్ జోన్ జట్టు అనంతపురం సీనియర్ జట్ల మధ్య శనివారం మ్యాచ్ ప్రారంభమైంది టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అనంతపురం జిల్లా జట్టు సౌత్ జోన్ బౌలర్ల పై విరుచుకుపడ్డారు అనంతపురం జిల్లా జట్టు బ్యాట్స్మెన్లు మచ్చ దత్తారెడ్డి అర్జున్ టెండూల్కర్ 85 పరుగులు సాధించారుమొదటి వికెట్ పార్ట్నర్ షిప్ కి 200 పరుగులు సాధించారు అనంతపురం జిల్లా జట్టు 50 ఓవర్ లో 417 పరుగులభారీ స్కూలు చేసింది అనంతపురం జిల్లా జట్టు బ్యాట్ మెన్ లు మచ్చా దత్త రెడ్డి 161 పరుగులు అర్జున్ టెండూల్కర్ 85 పరుగులు గిరినాథ్ రెడ్డి 74 పరుగులు హనీష్ వీరారెడ్డి 29 పరుగులు మహేంద్ర రెడ్డి 22 పరుగులు సాధించి అనంతపురం జిల్లా జట్టు భారీ స్కూలు చేయడంలో సక్సెస్ అయ్యారు రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ బౌలర్లు మాధవ రాయుడు రెండు వికెట్లు వాసు దేవరాజు రెండు వికెట్లు ఆంజనేయులు ఒక వికెట్ పటాన్ షరీఫ్ ఒక వికెట్ తీసుకున్నారు తర్వాత బ్యాటింగ్ చేసిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు 50 ఓవర్లలో 3 23 పరుగులు మాత్రమే చేసి అనంతపురం జిల్లా జట్టు చేతిలో ఓటమిపాలయ్యింది 95 పరుగుల తేడాతో అనంతపురం జిల్లా జట్టు రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు పై ఘన విజయం సాధించింది ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దత్తారెడ్డి ఎంపికయ్యారు రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టులోని ఓపెనింగ్ బ్యాట్స్మెన్ నిఖిలేశ్వర్ రెడ్డి 38 పరుగులు బ్యాట్స్మెన్లు పృథ్వీరాజ్ 112 పరుగులు ధనుష్ 77 పరుగులు వాసుదేవరాజు 30 పరుగులు సాధించారుఅనంతపురం జిల్లా జట్టు బౌలర్లు మల్లికార్జున రెండు వికెట్లు మహేందర్ రెడ్డి ఒక వికెట్ జయంత్ కృష్ణ ఒక వికెట్ వినయ్ కుమార్ ఒక వికెట్ తీసుకున్నారు సీనియర్స్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలలో అనంతపురం జిల్లా జట్టు మొదటి విజయాన్ని నమోదు చేసింది అనంతపురం జిల్లా జట్టు తర్వాత మ్యాచ్ ప్రకాశం జిల్లా జట్టుతో 13వ తారీకున ఆడనుంది విజయం సాధించినఅనంతపురం జిల్లా సీనియర్ జట్టును ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు

## శ్రీ సత్యసాయి రన్ అండ్ రైడ్ -- స్పిరిట్ ఆఫ్ యూనిటీ" పోస్టర్ విడుదల



పుట్టపర్తి, జూలై 11 (అనంత ప్రభ)
స్పిరిట్ ఆఫ్ యూనిటీ–శ్రీ సత్య సాయి రన్ ఊ రైడ్ 'కి పుట్టపర్తి వేదిక -- శ్రీ సత్యసాయి రన్ అండ్ రైడ్ పోస్టర్ విడుదల చేసిన శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆర్ జె రత్నాకర్

ఈ నెల 26వ తేదీన పుట్టపర్తిలో హిల్ వ్యూ స్టేడియం లో జరగనున్న శ్రీ సత్యసాయి రన్ అండ్ రైడ్ -- స్పిరిట్ ఆఫ్ యూనిటీ" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఈరోజు శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆర్ జె రత్నాకర్ గారు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా లిలిశ్రీ సత్యసాయి సేవా సంస్థల జాతీయ సేవా విభాగం (పురుషుల)కోఆర్డినేటర్ లి శ్రీ ఎస్ కోటేశ్వర రావు గారు లిలిశ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు లిశ్రీ =. లక్ష్మణ రావు గారు లి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు మూర్తి గారు, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ (పురుషుల )సమన్వయకర్త శ్రీ సి.గౌతమ్ గారు, శ్రీ సత్య సాయి జిల్లా సేవా విభాగం సమన్వయకర్త శ్రీ సీతారాం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ ఆర్. జె. రత్నాకర్ గారు మాట్లాడుతూ, 15 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈ ఉచిత కార్యక్రమానికి ముందుగానే నమోదు చేసుకుని, అత్యంత ఉత్సాహంతో పాల్గొని, భగవాన్ శ్రీ సత్యసాయి బోధించిన మానవతా సందేశాన్ని ప్రపంచానికి చాటాలని పిలుపునిచ్చారు.

పుట్టపర్తి పిలుస్తోంది... మనమందరం పాల్గొని ఈ మహత్తర సేవా యజ్ఞాన్ని విజయవంతం చేద్దాం.

## పుట్టపర్తిలో ప్రశాంత వాతావరణమే లక్ష్యం -- అర్బన్ సీఐ యువరాజు..

పుట్టపర్తి, జూలై 11 (అనంత ప్రభ)
బహిరంగ మద్యం సేవించిన 31 మందిపై కేసులు -- రూ.31 వేల జరిమానా.
డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన నలుగురికి కోర్టు ద్వారా రూ.40 వేల జరిమానా .
జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు , కదిరి డిఎస్పి ఇన్చార్జ్ శివన్నారాయణ స్వామి గారి పర్యవేక్షణలో ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన పుట్టపర్తిలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేసి, దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు పుట్టపర్తి అర్బన్ సీఐ యువరాజు ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.
ఈ సందర్భంగా అర్బన్ సీఐ యువరాజు మాట్లాడుతూ, పుట్టపర్తికి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు వస్తుంటారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణాన్ని కల్పించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.
బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, పేకాట, గంజాయి తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఇటీవల నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 31 మందిపై కేసులు నమోదు చేసి, రూ.31,000 జరిమానా విధించినట్లు తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురు వాహనదారులకు కోర్టు ద్వారా ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.40,000 జరిమానా విధించబడిందని వెల్లడించారు.
పుట్టపర్తిలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం వాహన తనిఖీలు, రాత్రి గస్తీ, డ్రోన్ కెమెరాలతో నిఘా చర్యలు, అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక పర్యవేక్షణ



నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు
రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

విదేశీ భక్తులు, పర్యాటకులు, స్థానిక ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు.
ప్రజలు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.
"పుట్టపర్తి ఆధ్యాత్మికతకు ప్రతీక. ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడు ప్రశాంతంగా, సురక్షితంగా దర్శనం చేసుకుని మంచి అనుభూతితో తిరిగి వెళ్లేలా పోలీసు శాఖ నిరంతరం కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుంది" అని అర్బన్ సీఐ యువరాజు తెలిపారు.

## రాజీమార్గమే.. రాజమార్గం జిల్లా ప్రధాన న్యాయమూర్తి (జడ్జ్) ఈ. భీమారావు

అనంత, జులై 11 (అనంత ప్రభ)
జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ న్యూఢిల్లీ ఆదేశాల మేరకు రాష్ట్ర న్యాయ సేవ సంస్థ అమరావతి సూచన మేరకు అనంతపురం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ. భీమారావు అధ్యక్షతన శనివారం రోజున అనంతపురం ఉమ్మడి జిల్లా కోర్టు నందు రాజీ దగిన కేసులో పరిష్కారం కోసం రెండవ జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ భీమారావు మాట్లాడుతూ లోక అదాలత్ తీర్పుకు ఎటువంటి ఆపిల్ చేసే అవకాశం ఉండదని మరియు రెగ్యులర్ గా కోర్టులో కేసులు పరిష్కారమైనప్పుడు ఆ కేసులో ఎవరో ఒకరు గెలిచే అవకాశం ఉంటుంది. అదే లోక అదాలత్ లో కేసులు పరిష్కారం చేసుకుంటే ఇరువురు పార్టీలు సంతోషంగా ఇంటికి చేరుకోవచ్చని రాజీవ్ మార్గమే రాజమార్గమని తెలిపారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ శనివారం రోజు జరుగుతున్న రెండవ జాతీయ లోక అదాలత్ ఎక్కువ కేసులను పరిష్కారం చేసుకొని సుఖమైన జీవితాన్ని పొందాలని కోరారు. శనివారం రోజు జరిగిన రెండవ జాతీయ లోకదాలత్ కేసుల వివరాలు ఇలా ఉన్నాయి. మోటర్ వాహనాల ప్రమాద కేసుల 43 ఉన్నాయి. వీటిలో కక్ష దారులకు దాదాపు 3,27,5500 రూపాయల నష్ట పరిహారం ఇచ్చే విధంగా అవార్డు ఇవ్వడం జరిగింది. సివిల్ ధావాలు 177 పరిష్కారమయ్యాయి. సివిల్ దావాలో పరిష్కారమైన మొత్తం 9,25,68,609 రూపాయలు, ఫ్రీ లిటిగేషన్ 107




కేసులు పరిష్కారం అయ్యాయి. ఫ్రీ లిటిగేషన్ కేసులో పరిష్కారమైన మెత్తం 56,15,000 రూపాయలు, ఎన్ ఐ యాక్ట్ కేసులు 8 పరిష్కారమయ్యాయి, ఎన్ ఐ యాక్ట్ కేసులో పరిష్కారమైన మొత్తం 2,00,000 రూపాయలు శనివారం రోజు జరిగిన రెండవ జాతీయ లోక్ అదాలత్ పరిష్కార కేసుల సంఖ్య 11,989 మొత్తం కేసులలో పరిష్కారమైన మొత్తం 14,93,13.511 రూపాయలు ఈ కార్యక్రమంలో మొదట అదనపు జిల్లా సి.సత్యవాణి, అదనపు న్యాయమూర్తులు, సీనియర్ న్యాయమూర్తులు, జూనియర్ న్యాయమూర్తులు, పోలీస్ సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. పద్మజ, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు, బిఎస్ఎన్ఎల్ అధికారులు, న్యాయవాదులు మరియు కక్ష దారులు పాల్గొన్నారు

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

పుట్టపర్తి, జూలై 11 (అనంత ప్రభ)
ప్రపంచ జనాభా దినోత్సవం--2026ను పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం పుట్టపర్తిలో ఘనంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.

కుటుంబ నియంత్రణ, మాతా--శిశు ఆరోగ్యం, మహిళల సాధికారత, బాలికల విద్య, బాధ్యతాయుతమైన తల్లిదండ్రత్వం, మరియు సమతుల్య జనాభా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం సాగింది.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి వై జంక్షన్ వరకు నిర్వహించిన ఈ భారీ అవగాహన ర్యాలీని కలెక్టర్ గారు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ...
భారత ప్రభుత్వం ఈ ఏడాది నిర్దేశించిన నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సూచించారు ."పిల్లల మధ్య సరైన ఎడం



-- ఆరోగ్యకరమైన, ఆనందకరమైన కుటుంబానికి ఆధారం","పిల్లల మధ్య ఎడం పాటిద్దాం -- ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం"
అనే నినాదాలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన కుటుంబ జీవితాన్ని నిర్మించుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ప్రపంచ జనాభా దినోత్సవం ముఖ్య ఉద్దేశం కుటుంబ నియంత్రణ, జననాల మధ్య సరైన విరామం, మాతా--శిశు సంక్షేమం, మహిళల ఆరోగ్యం, బాలికల విద్య మరియు లింగ సమానత్వం వంటి అంశాలపై ప్రజలను చైతన్యపరచడమేనని తెలిపారు. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఉచితంగా అందిస్తున్న వివిధ రకాల కుటుంబ నియంత్రణ సేవలను ప్రతి అర్హులైన దంపతులు సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ గారు కోరారు.

## పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి





యాడికి, జులై 11(అనంత ప్రభ)
యాడికి మండలం చందన గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శనివారం రైతులకు పంపిణీ చేశారు. సుమారు 1,500 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త పాసు పుస్తకాలు అత్యాధునిక సాంకేతికతతో రూపొందించబడినవని తెలిపారు. ప్రతి పాసు పుస్తకంలో క్యూఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేస్తే రైతు పూర్తి భూ వివరాలతో పాటు భూమి ఉన్న ప్రాంతాన్ని మ్యాప్ ద్వారా గుర్తించే సదుపాయం కూడా ఉంటుందన్నారు. ఈ పాసు పుస్తకాలతో భూ యాజమాన్యానికి మరింత భద్రత, పారదర్శకత ఏర్పడి రైతులకు శాశ్వత భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమనాయుడు, మాదాల అనిల్, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, పరిమి చరణ్, పరిమి శ్రీహరి, రవికుమార్ రెడ్డి, జల్లా గంగిరెడ్డి, గండికోట లక్ష్మణ్, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు

## డెంగ్యూపై అప్రమత్తతే రక్షణ చుక్కలూరులో అవగాహన ర్యాలీ





యాడికి, జూలై 11 (అనంత ప్రభ)
ప్రపంచ జనాభా దినోత్సవం, డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి డి ఓబుల్ ఆదేశాల మేరకు మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ లావణ్య, డాక్టర్ కీర్తి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు ప్రజలకు డెంగ్యూ నివారణ, వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించడం ద్వారా దోమల నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్‌ను పరిశీలించి, జ్వరంతో వచ్చే ప్రతి రోగికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికున్‌గున్యా పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని, గ్రామాల నుంచి ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు సేకరించే రక్త నమూనాలను సకాలంలో పరీక్షించాలని ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతికి సూచించారు. కార్యక్రమంలో మేల్ హెల్త్ అసిస్టెంట్ నారాయణస్వామి, ఏఎన్‌ఎంలు, ఫార్మసిస్ట్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## బత్తల వారి కుటుంబ వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు



యాడికి, జూలై 11 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో బత్తల కుటుంబ వివాహ రిసెప్షన్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు యాడికి మండలానికి చెందిన టీడీపీ నాయకులు, ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమనాయుడు, రూపునేని రాజశేఖర్, కుండా లక్ష్మీనారాయణ, మార్కే చంద్రమౌళి, మూలింటి శివప్రసాద్, పప్పు చౌడతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు

## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, జూలై 11 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం ఎర్రగుంటపల్లె లోని బాణా సూర్యనారాయణ రెడ్డి కుమారుని నిశ్చితార్థ ఆహ్వానం మేరకు శ్రీ పద్మావతి కన్వెన్షన్ హాల్ లో నవీన్ రెడ్డి, కల్పన ఎంగేజ్మెంట్ కి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి, ఆయనతోపాటు ఆర్.టి.ఐ జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు కోడేగంటి నబి రసూల్, బాణా సూర్యనారాయణ రెడ్డి

## ప్రముఖ గాయని ఎస్.జానకి ఇక లేరు



అనంతపురం, జూలై 11 (అనంత ప్రభ)
ప్రముఖ గాయని ఎస్.జానకి (88) కన్నుమూశారు.
మైసూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచారు.
ఈ విషయాన్ని ఆమె మనవరాలు ధ్రువీకరించారు.
ఎస్.జానకి తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో 50 వేలకుపైగా పాటలు పాడారు.
ఉత్తమ గాయనిగా 4 జాతీయ అవార్డులు అందుకున్నారు.
2013లో భారత ప్రభుత్వం ఆమెను పద్మభూషణ్‌తో సత్కరించింది.

## సంపద కాదు, సంస్కారమే శాశ్వత వారసత్వం



యాడికి, జులై 11 (అనంత ప్రభ)
పిల్లలకు ఎంత ఆస్తి ఇచ్చామన్నది కాదు, ఎలాంటి విలువలు నేర్పామన్నదే వారి జీవితాన్ని నిర్ణయిస్తుంది. ప్రస్తుత సమాజంలో పిల్లలకు ఉన్నత విద్య, మంచి ఉద్యోగం, అధిక ఆదాయం కోసం తల్లిదండ్రులు ఎంతగానో శ్రమిస్తున్నారు. ర్యాంకులు, పోటీ పరీక్షలు, సాంకేతిక నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. అయితే జీవితం విజయవంతం కావడానికి అవసరమైన కుటుంబ విలువలు, మానవీయత, బంధాల గొప్పతనం, పెద్దల పట్ల గౌరవం, ప్రేమాభిమానాల వంటి సంస్కారాలను నేర్పించడం క్రమంగా తగ్గిపోతోంది. డబ్బు సంపాదించడం ఒక నైపుణ్యమైతే, మనుషుల మనసులు గెలుచుకోవడం ఒక గొప్ప గుణం. ఇల్లు నిర్మించడం ఒక సాధన అయితే, ఆ ఇంటిని ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవంతో నిలబెట్టుకోవడం నిజమైన విజయం. ఆస్తులు జీవితానికి సౌకర్యాలను అందించవచ్చు. కానీ ఆప్యాయమైన కుటుంబం, బలమైన అనుబంధాలు, మంచి సంస్కారం మాత్రమే జీవితానికి నిజమైన ఆనందాన్ని అందిస్తాయి. అందుకే పిల్లలకు బ్యాంకు బ్యాలెన్స్ కంటే విలువైనది మంచి వ్యక్తిత్వం, కుటుంబ బంధాల పట్ల గౌరవం, మానవీయతను వారసత్వంగా అందించడం. సంపద తరాల వరకు నిలవకపోవచ్చు, కానీ సంస్కారం తరతరాలకు నిలిచే శాశ్వత వారసత్వం. పిల్లలకు మనం ఇవ్వగలిగే గొప్ప బహుమతి ఆస్తులు కాదు, మంచి విలువలు, మంచి నడవడిక, కుటుంబ బంధాల పట్ల ప్రేమ.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో అమరావతి నగర్‌కు రూ.5.90 లక్షల ఊరట: లలితమ్మ



ఆదోని, జూలై 11 (అనంత ప్రభ)
ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా ఆదోని మున్సిపాలిటీ 35వ వార్డు అమరావతి నగర్ కాలనీకి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు రూ.5.90 లక్షల ఆర్థిక సాయం అందిందని మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తెలిపారు. ఆదోనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. పార్థసారథి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. వివిధ వ్యాధులతో సొంత ఖర్చులతో చికిత్స చేయించుకున్న వారు ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ విడతలో మొత్తం 68 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేయగా, అమరావతి నగర్ వార్డుకు చెందిన ఆరుగురికి రూ.5.90 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసినట్లు చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో సొంత డబ్బులతో వైద్యం చేయించుకున్న వారు ఆసుపత్రి బిల్లులు, రసీదులతో ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అప్పులు చేసి వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసాగా నిలుస్తోందని లలితమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉపేంద్ర, పరశురాం, మహాదేవ, నాగార్జున, బోయ చంద్ర, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
ఇంకా బలమైన హెడ్డింగ్‌లు కూడా ఇవి:
అమరావతి నగర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ అండ... రూ.5.90 లక్షల చెక్కులు
ఆరుగురు లబ్ధిదారులకు రూ.5.90 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ సాయం
వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా... అమరావతి నగర్‌కు రూ.5.90 లక్షలు
సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఆరుగురు కుటుంబాలకు ఆర్థిక చేయూత: లలితమ్మ

## ప్రతి ఓటు అమూల్యం...వెరిఫికేషన్ తప్పనిసరి: ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి



ఆలూరు, జూలై 11 (అనంత ప్రభ)
ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంతో పాటు ఆలూరు పట్టణంలోని 133,134,135 పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్)వెరిఫికేషన్ ప్రక్రియను ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి శనివారం పరిశీలించారు. గ్రామ,పట్టణ ప్రాంతాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి సందర్శించిన ఆయన వెరిఫికేషన్ ప్రక్రియ సక్రమంగా కొనసాగుతున్న తీరును పరిశీలించి సంబంధిత బీఎల్ఏలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఓటు అమూల్యమైనదని,ప్రతి ఓటరు తమ ఓటు వివరాలను పార్టీ బీఎల్ఏలు,సంబంధిత బీఎల్‌వోల సహకారంతో తప్పనిసరిగా వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలకమని,ప్రతి పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. పార్టీ అందుబాటులోకి తీసుకొచ్చిన మై బూత్--మై ఓటర్ యాప్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల ఓట్లు తొలగించబడకుండా బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి ఓటర్లకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా అన్ని అర్హులైన ఓటర్లకు ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బీఎల్ఏలకు ఎదురవుతున్న సమస్యలు,సందేహాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకుని తగిన సూచనలు,సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు,పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు,సభ్యులు,బీఎల్ఏలు తదితరులు

## చెత్తకు చెక్... పరిశుభ్ర పెద్దతుంబలం



ఆదోని, జూలై 11 (అనంత ప్రభ)
పెద్దతుంబలం: గ్రామ పరిశుభ్రత, పారిశుద్ధ్య పరిరక్షణే లక్ష్యంగా కర్నూలు జిల్లా ఇన్‌చార్జి గుడిసె ఆది కృష్ణమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో పెద్దతుంబలం గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన రహదారులు, మురుగు కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను బుల్డోజర్ సహాయంతో పూర్తిస్థాయిలో శుభ్రం చేయించారు. చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న కాలువల్లో పేరుకుపోయిన మురుగు, చెత్తను తొలగించడంతో గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలకు గణనీయమైన ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా సేవాసమితి ప్రతినిధులు మాట్లాడుతూ పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రతే తొలి అడుగు అని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ భారత్ లక్ష్య సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పారిశుద్ధ్య సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సేవాసమితి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవే ధ్యేయంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుడిసె శ్రీరాములు, బెస్త ఓంకార్, పెద్దతుంబలం నరసప్ప, శ్రీనివాసులు, ఉసేనప్ప, మురళి, బజారప్ప, కపటి మాధవ, మల్లికార్జున, రాగప్ప, మహాదేవ, రాఘవరెడ్డి, బాబురావు, గనేకల బంగారు బాబు, ఎల్లప్ప, కుప్పగల్ హనుమంతు, ఆంజనేయులు, భరత్, వీరేష్, చంద్ర, పెద్ద చిట్టి, చిన్న చిట్టి, చెరుకట్ట ఉసేని, నర్సప్ప, శ్రీనివాసులు, నర్సారెడ్డి, గ్రామ పెద్దలు, యువత, సేవాసమితి సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## మొహరం పండుగ సందర్భంగా అరవకూరు లో వీధి దీపాల ఏర్పాటు



కూడేరు, జులై 10 ( అనంత ప్రభ)
కూడేరు మండల పరిధి లోనే అరవకూరు గ్రామంలో శనివారం రోజున మొహరం పండుగ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలు మేరకు మొహారం సందర్భంగా ఎల్ఈడి దీపాలన స్ట్రీట్ లెట్లు వెలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ కురుగుంట ప్రసాద్, పుట్టా నరేష్,టీడీపీ గ్రామ అధ్యక్షులు బంది శ్రీరాములు,బొగ్గు నారాయణ, బండే అంజి, బంది సంగన్న,పిల్డ్ అసిస్టెంట్ వెంటేష్, సుబ్బారాయుడు, చెన్నయ్య,అశోక్,౽ క.రాము,కె శ్రీనివాసులు,నాగప్ప చిన్నఒబన్న,నరేష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన మండల తహాశీల్దారు మోహన్ కుమార్



కూడేరు, జులై 11 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామంలో శనివారం రోజున ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బి ఎల్ ఓ ల పనితీరు ను తహాశీల్దారు మోహన్ కుమార్ పరిశీలించారు. సమయం తక్కువ ఉన్నందున బి ఎల్ ఓ మరియు బూత్ కమిటీ సభ్యులతో కలిసి తహాశీల్దారు ఇల్లు ఇల్లు తిరుగుతూ ఓటర్ల వివరాలను పరిశీలించారు వెరిఫికేషన్ గడువు మరొక మూడు రోజులలో ముగియబోతున్నందున ప్రతి ఓటరు ధ్రువీకరణ పూర్తి చేసుకోవాలని తహాశీల్దారు కోరారు. వెరిఫికేషన్ చేయని వారి పేర్లు ఓటర్ల జాబితా నుండి తొలగించబడే అవకాశం ఉన్నందున ప్రతి ఓటరు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత బి ఎల్ ఓ లను మరియు బిఎల్ఏ లను లేదా ఎన్నికల అధికారిని సంప్రదించి ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తహాశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు, బి ఎల్ ఏ లు, పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి.. అభిమానుల హృదయపూర్వక ప్రార్థనలు



ఆదోని, జూలై 11 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ముంబైలో కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్నారనే వార్తతో అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని, మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో తిరిగి పాల్గొనాలని ఆకాంక్షిస్తున్నారు. "పవన్ కళ్యాణ్ మా అభిమాన నాయకుడు మాత్రమే కాదు.. కోట్లాది మంది ప్రజలకు ధైర్యం, నమ్మకం. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆరోగ్యాన్ని, దీర్ఘాయుష్షును ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం. త్వరగా కోలుకుని ప్రజల మధ్యకు రావాలని కోరుకుంటున్నాం. మీ కోసం కోట్లాది హృదయాలు ప్రార్థిస్తున్నాయి" అని అభిమానులు తెలిపారు

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో 68 కుటుంబాలకు ఊరట.. రూ.36.22 లక్షల ఆర్థిక సహాయం పంపిణీ



ఆదోని, జూలై 11 (అనంత ప్రభ)
ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలు పొందుతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆదోని ఎమ్మెల్యే డా.పి.వి.పార్థసారథి వాల్మీకి తెలిపారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 68 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.36,22,690 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తోందని,అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందేలా ప్రత్యేక శ్రద్ధతో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తమ కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి నివేదించి సహాయం అందించేలా కృషి చేస్తున్నామన్నారు.ప్రజల కష్టాల్లో అండగా నిలవడమే ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే డా.పి.వి.పార్థసారథి వాల్మీకి పట్ల కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కూటమి నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది,లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.









## వీటిని రాస్తే దోమలు కుట్టవట..



లైట్ కలర్ డ్రెస్సెస్..

మీరు గమనించారా.. డార్క్ కలర్స్ డ్రెస్సెస్ వేసుకుంటే దోమలు ఎక్కువ కుడతాయి. అలా కాకుండా ఉండేందుకు లైట్ కలర్ బట్టలు వేసుకోవాలి.

నిండుగా బట్టలు వేసుకోవడం..

చర్మం కనిపించేలా బట్టలు వేసుకుంటే దోమలు కుడతాయి. అందుకే నిండుగా కవర్ అయ్యేలా బట్టలు వేసుకోండి. దీని వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

గాలి వీచే చోట్ల ఉండడం..

గాలికి దోమలు చాలా వరకూ ఉండవు. కాబట్టి, మీరు గాలి ఎక్కువగా ఉండే స్థలంలో ఉ ఒండండి. దీంతో దోమలు మిమ్మల్ని ఎక్కువగా కుట్టవు. మీ చుట్టు కూడా ఉండవు.

ఇంటి చుట్టు పక్కల ఉండే చెత్తని క్లీన్ చేయాలి. గడ్డిని తీసేయాలి. ఇందులోనే ఎక్కువగా దోమలు ఉంటాయి. వీటిని క్లీన్ చేయడం వల్ల దోమలు కుట్టకుండా తప్పించుకోవచ్చు.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



దోశె, ఇడ్లీ, వడ...ఇవే బ్రేక్ ఫాస్ట్‌లు తిని తిని బోరు కొట్టిందా? అయితే ఇలా పెసర, సొరకాయ దోశెలు వేసుకుని తినండి. కొబ్బరి చట్నీతో ఈ దోశెను తింటే రుచి మామూలుగా ఉండదు. ఆరోగ్యానికి పెసర్లు, సొరకాయ... రెండూ మేలే చేస్తుంది. కాబట్టి వీటిని తినడం వల్ల అంతా ఆరోగ్యమే.

కావాల్సిన పదార్థాలు
పెసర పప్పు – ఒక కప్పు
సొరకాయ ముక్కలు – ఒక కప్పు
బియ్యప్పిండి – ఒక స్పూను
అల్లం ముక్క – చిన్నది
పచ్చిమిర్చి – రెండు
కొత్తిమీర – ఒక కట్ట
నూనె – రెండు టేబుల్ స్పూన్లు
ఉప్పు – రుచికి సరిపడా

తయారీ ఇలా
1. పెసర పప్పు ముందు రోజు రాత్రే నానబెట్టుకోవాలి.
2. ఉదయం మిక్సీలో పెసరపప్పు, అల్లం, పచ్చిమిర్చి వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
3. ఆ మిశ్రమం మరీ జారుగా కాకుండా గట్టిగా రుబ్బుకోవాలి.
4. సొరకాయ ముక్కలను కూడా మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
5. ఆ సొరకాయ పిండిని పెసరపప్పు మిశ్రమంలో కలుపుకోవాలి.
6. అందులో కొత్తిమీర తరుగు, బియ్యప్పిండి, ఉప్పు కలుపుకోవాలి.
7. పిండి మరీ గట్టిగా ఉండే కాస్త నీళ్లు కలుపుకోవచ్చు.
8. స్టవ్ పై పెనం పెట్టి నూనె వేసుకోవాలి. పిండిని దోశెలా వేసుకోవాలి.
9. రెండు వైపులా కాల్చుకుని కొబ్బరి చట్నీతో తింటే ఆ టేస్టే వేరు.

పెసరపప్పు తినడం వల్ల బరువు పెరగరు. కాబట్టి పెసరట్టును తరచూ చేసుకుని తింటే మంచిది. పెసరట్టు తినడం వల్ల త్వరగా పొట్ట నిండిన ఫీలింగ్ వస్తుంది. తద్వారా ఎక్కువ తినకుండా కంట్రోల్ చేసుకోవచ్చు. పెసరపప్పులో పొటాషియం, ఐరన్ అధికంగా ఉంటాయి. అందువల్ల రక్తహీనత సమస్య రాకుండా ఉంటుంది. అంతే కాదు పెసర్లు అధిక రక్తపోటు బారిన పడకుండా కాపాడతాయి. కండరాల తిమ్మిరి, నొప్పులను తగ్గించడంలో ఇవి ముందుంటాయి. వీటిలో మెగ్నీషియం, రాగి, ఫోలేట్, ఫైబర్, విటమిన్ బి6 వంటి ఆవశ్యక పోషకాలు ఉంటాయి.

సొరకాయ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కాల్షియం, విటమిన్ సి, ఫాస్ఫరస్, బి కాంప్లెక్స్ అధికంగా ఉంటుంది. సొరకాయ తినడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి సొరకాయ దోశె వేసవిలో తినడం వల్ల శరీరానికి చల్లదనం వస్తుంది. సొరకాయల్లో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. ఆయుర్వేదం చెప్పిన ప్రకారం సొరకాయ, పెరుగు కలిపి తింటే ఎంతో ఆరోగ్యం. సొరకాయ తినడం వల్ల శరీరానికి అందే కేలరీలు చాలా తక్కువ. కాబట్టి బరువు పెరుగుతామన్న భయం అవసరం లేదు. మూత్రాశయ ఇన్ఫెక్షన్ సమస్య ఉన్న వారికి సొరకాయ చాలా మేలు చేస్తుంది. ఇది తినడం వల్ల దాహాన్ని తగ్గిస్తుంది.

## పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్




క్యాబేజీతో చేసే వంటలు చాలా తక్కువ. కూర, వేపుడు, మంచురియా మాత్రమే చేస్తారనుకుంటాం కానీ వాటితో వడలు కూడా చేసుకోవచ్చు. పిల్లలకు, పెద్దలకు నచ్చే స్నాక్ రెసిపీ. ఒకసారి చేసుకుంటే మళ్లీ తినాలనిపిస్తుంది.వీటిని చేయడం పెద్ద కష్టమేం కాదు.

కావాల్సిన పదార్థాలు ,క్యాబేజీ తరుగు – ముప్పావు కప్పు
మినప్పప్పు – అర కప్పు, కొత్తిమీర తరుగు – పావు కప్పు
పచ్చిమిర్చి – ఒకటి, ఉప్పు –రుచికి సరిపడా
నీళ్లు – తగినన్ని, నూనె – డీప్ ఫ్రై చేయడానికి సరిపడా
పచ్చి బఠానీ – పావు కప్పు, ఉల్లిపాయ – ఒకటి

తయారీ ఇలా
1. మినపప్పు నాలుగ్గంటలు నానబెట్టి రుబ్బుకోవాలి. నీరు ఎక్కువగా వేయకుండా చిక్కగా రుబ్బుకోవాలి.
2. క్యాబేజీ సన్నగా తరుక్కోవాలి. పచ్చి బఠానీలు ఉడకబెట్టాలి.
3. పచ్చిబఠానీలను మెత్తగా చేత్తో నలిపేయాలి.
4. మినపప్పు రుబ్బును గిన్నెలో వేసి అందులో పచ్చిబఠానీల పేస్టు, క్యాబేజీ తరుగు, ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు వేసి కలపాలి.
5. అందులో ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలపాలి.
6. కళాయిలో నూనె వేసి వేడెక్కనివ్వాలి.
7. రుబ్బును వడల్లా నూనెలో వేయించుకుంటే క్యాబేజీ వడలు రెడీ అయిపోతాయి.
8. నూనెను పీల్చే కాగితంపై వాటిని వేస్తే వడల్లో ఉన్న నూనెను పీల్చేస్తాయి.

క్యాబేజీ ఉపయోగాలు...
క్యాబేజీ వాసన చాలా మందికి నచ్చదు. కానీ అది పోషకాల పుట్ట. ఇందులో కాల్షియం, అయోడిన్, పొటాషియం, సల్ఫర్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. విటమిన్ల విషయానికి వస్తే ఎ, బి, సి , ఇ, కెతో పాటూ ఫోలిక్ యాసిడ్లు లభిస్తాయి. ఈ కూర తినడం వల్ల బరువు పెరగరు. క్యాలరీలు చాలా తక్కువగా లభిస్తాయి. దీనిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ శక్తి అధికం. క్యాబేజీని తరచూ తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. మహిళలు దీన్ని తినడం రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. అయితే అధికంగా తింటే మాత్రం సమస్యలు వస్తాయి. ఆడవారిలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వారానికి రెండు మూడు సార్లు కన్నా ఎక్కువ తినకూడదు. గుండెజబ్బులు, స్ట్రోక్ వచ్చే అవకాశాన్ని, చర్మ సంబంధిత సమస్యల్ని, అల్సర్లను తగ్గించే లక్షణం ఉంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉ ంటుంది. దీనితో చేసిన వంటలు తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. చైనీయులు క్యాబేజీ రసాన్ని ఔషధాల్లో వాడతారు. పచ్చి క్యాబేజీ రసాన్ని తాగినా ఎంతో మేలు జరుగుతుంది. క్యాబేజీని పచ్చిగా కూడా తినగం, ఫాస్ట్ ఫుడ్‌లలో పచ్చిగానే చల్లుతారు. రైస్‌కు ఇవి ఎంతో రుచిని ఇస్తాయి. ఇక టమోటా వేసి వండే క్యాబేజీ కూర,క్యాబేజీ వేపుడు చాలా రుచిగా ఉంటాయి. పిల్లలకు దీన్ని కనీసం వారానికి రెండు సార్లు పెట్టడం వల్ల చాలా మేలు జరుగుతుంది.

## మటన్ మెత్తగా, త్వరగా ఉడకాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



అల్లం..

మటన్ ఉడికించేప్పుడు దానిలో అల్లం తురిమి/ అల్లం పేస్ట్ వేయండి. ఇలా చేస్తే.. మటన్ తర్వగా ఉడుకుతుంది. అల్లంలోని ప్రొటియోల్కెటి ఎంజైమ్స్ కారణంగా.. మటన్ మెత్తగా, త్వరగా ఉండుకుతుంది. మటన్ కూరలో సాధారణంగా అల్లంవెల్లుల్లి పేస్ట్ వేస్తూ ఉంటాం. కానీ ముందు అల్లం తురము వేసి మాంసం ఉడికిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయండి.

బొప్పాయి..

మటన్ ఉడికేప్పుడు.. బొప్పాయి ముక్కలు వేసినా త్వరగా, మెత్తగా ఉండుకుతుంది. కుక్కర్‌లో మటన్ ఉడికించేప్పుడు.. పచ్చి బొప్పాయి ముక్క వేసి మూత పెట్టండి. ఇలా చేస్తే మాంసం మెత్తగా ఉడకడమే కాదు, మృదువుగానూ ఉంటుంది. బొప్పాయిలోని పెపైన్ అనే ఎంజైమ్ మాంసంలోని బంధాలు విడిగొడుతుంది. బొప్పాయిలోని ఎంజైమ్స్ మటన్ తొందరగా ఉ దకడానికి సహాయపడతాయి. బొప్పాయి ఎక్కువగా వేయవద్దు.. ఇలా చేస్తే కర్రీ టేస్ట్ మారిపోతుంది.

పెరగుతో మారినేట్ చేయండి..

మటన్ వండటానికి ఒక గంట ముందు.. మాంసాన్ని పెరుగులో మారినేట్ చేయండి. ఇలా మాంసాన్ని పెరుగులో గంటసేపు నానబెటితే త్వరగా ఉడుకుతుంది

## ఇంట్లోనే ఈజీగా పీల్ ఆఫ్ మాస్క్ తయారు చేసుకోండిలా..!

చాలామంది అమ్మాయిలు.. వాళ్ల బ్యూటీ కేర్‌లో పీల్ – ఆఫ్ మాస్క్‌లు వాడుతూ ఉంటారు. పీల్ – ఆఫ్ మాస్క్‌లు చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఇవి డెడ్ సెల్స్‌ను తొలగించి, చర్మ రంధ్రాలను అన్‌లాగ్ చేయడంలో సహా–యపడతాయి. చర్మం నుంచి మురికి, నూనె, ఇతర మలినాలను తొలగించి రిఫ్రెష్‌గా మారుస్తుంది. మొటిమలు, మొటిమల మచ్చలను తొలగిస్తాయి. పీల్–ఆఫ్ మాస్క్‌లను తరచుగా వాడితే.. చర్మం మృదువుగా, కోమలంగా మార–ుతుంది. ముడతలు, గీతలు కూడా మాయం అవుతాయి. అయితే, చాలామంది మార్కెట్లో దొరికే పీల్ – ఆఫ్ మాస్క్‌లను ఎక్కువగా వాడుతూ ఉంటారు. మన ఇంట్లో దొరికే సహజ పదార్థాలతో.. పీల్ – ఆఫ్ మాస్కాలను సులభంగా తయారు చేసుకోవచ్చు.

చార్కోల్ పీల్ – ఆప్ మాస్క్..

మీ సౌంద్య సంరక్షణలో చార్కోల్ అద్భుతం చేస్తుందనే చెప్పాలి. ఇది చర్మం నుంచి టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. చర్మ రంధ్రాలను లోతుగా శుభ్రపరుస్తుంది. పోర్స్ బిగించి, చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా మారుసుతుంది. చార్కోల్ పీల్ – ఆప్ మాస్క్‌ను తయారు చేయడానికి.. ఒక టేబుల్ స్పూన్ యాక్టివేటెడ్ చార్‌కోల్ పౌడర్, ఒక టేబుల్ స్పూన్ బెంటోనైట్ క్లే, ఒక టేబుల్ స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్‌ను ఒక గిన్నెలో తీసుకుని మిక్స్ చేయండి. దీనిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి పేస్ట్‌లా చేయాలి. దీన్ని మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. ఇది 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దీన్ని మెల్లగా తొలగించండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మీ ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.

ఎగ్ వైట్ పీల్ – ఆఫ్ మాస్క్..

ఎగ్ వైట్‌లో ప్రోటీన్ మెండుగా ఉంటుంది. ఇది చర్మాన్ని బిగుతుగా ఉంచుతుంది, మొటిమలు, మొటిమల మచ్చలను దూరం చేస్తుంది. మొటిమల సమస్యతో బాధపడే వారికి ఈ పీల్ – ఆఫ్ మాస్క్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీన్ని త–యారు చేయడానికి.. గుడ్డు తెల్లసొనను.. నురుగులా అయ్యేవరకు బీట్ చేయండి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 10–15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దాన్ని పీల్ చేయండి.

కాఫీ పీల్ – ఆఫ్ మాస్క్..

కాఫీలో యాంటీఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది వృద్ధాప్య ఛాయలను నిరోధిస్తుంది, వాపును తగ్గిస్తుంది, చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. కాఫీ పీల్–ఆఫ్ మాస్క్‌ను తయారు చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో, ఒక టేబుల్ స్పూన్ తేనెను, అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ మిక్స్ చేయండి. దానిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి మెత్తగా పేస్ట్ అయ్యేవరకు కలపాలి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఈ తర్వాత పీల్ ఆఫ్ చేయండి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా, రిఫ్లేష్‌గా ఉంచడమే కాకుండా.. ముతలు, గీతలను తగ్గిస్తుంది.

కీరా పీల్ – ఆఫ్ మాస్క్..

వేసవి అధిక ఉష్ణోగ్రతల నుంచి చర్మాన్ని రక్షించడానికి.. కీరా పీల్ ఆఫ్ మాస్క్ బెస్ట్ అని చెప్పొచ్చు. కీరా శీతలీకరణ గుణాలు మెండుగా ఉంటాయి, ఇది వడదెబ్బ తగిలిన చర్మాన్ని శాంతపరుస్తుంది, మంట, ఎరుపును దూరం చేస్తుంది. కీరా పీల్ – ఆఫ్ మాస్క్ తయారు చేయడానికి. కీరా పేస్ట్‌లో ఒక టేబులు స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ వేస్ మెత్తని పేస్ట్‌లా చేయండి. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసి.. 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత పీల్



# టాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్ రూమర్స్? ఆ హీరోతో రిలేషన్‌లో ఉన్నానంటూ హీరోయిన్ ట్విస్ట్!





చిత్ర పరిశ్రమలో బ్యాచిలర్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నటీనటులంతా ఒక్కొక్కరిగా మ్యారేజ్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నా. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఈ ట్రెండ్ కొనసాగుతోంది. ఎప్పటి నుంచో ప్రేమాయణం సాగిస్తున్న అమ్మాయిలంతా తమ పార్టనర్స్, కాబోయే భర్తలను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లోకి తమిళ నటి బ్రిగిదా సాగా ఎంట్రీ ఇచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే..

తమిళనాడుకు చెందిన బ్రిగిదా సాగా.. తొలుత ఆహా కళ్యాణం అనే తమిళ సీరియల్‌లో పవి టీచర్‌గా బాగా ఫేమస్ అయ్యారు. ఈ పాపులారిటీతో సినీరంగం నుంచి ఆమెకు అవకాశాలు వచ్చాయి. 2019లో అయోగ్య అనే సినిమాతో వెండితెర మీదకి అడుగుపెట్టారు బ్రిగిదా. ఆ తర్వాత వర్మా, మాస్టర్ సినిమాలలో నటించారు. వెళన్, ఇరవిన్ నిజాల్, గరుగన్, కొజిపణ్ణై చెల్లాదురై, మార్గాన్, ఇడ్లీ కడాయ్, హాట్ స్పాట్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సింధూరం, పెదకాపు పార్ట్ 1 సినిమాలతో తెలుగు వారిని కూడా ఆకట్టుకున్నారు.

అందరు హీరోయిన్ల మాదిరిగానే బ్రిగిదాపైనా పలు రూమర్స్ వచ్చాయి. ప్రధానంగా తెలుగు డైరెక్టర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఫేమ్ శ్రీకాంత్ అడ్డాలతో బ్రిగిదా రిలేష-న్‌లో ఉన్నారంటూ అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో వీరి వ్యవహారం చర్చనీయాంశమైంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెదకాపు సినిమాలో బ్రిగిదా సాగా నటించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దీనిపై స్పందించలేదు.

కానీ తమిళ దర్శకుడు, నటుడు పార్థిబన్ అప్పట్లోనే బ్రిగిదా- శ్రీకాంత్ అడ్డాల వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మీడియాపై మండిపడ్డారు. ఇదంతా ఒట్టిదేనని, వీరిద్దరి మధ్య ఎలాంటి బంధం లేదని తేల్చేశారు. శ్రీకాంత్ సతీమణి రాగసుధను తానే కోలీవుడ్‌కి పరిచయం చేశానని, ఇలాంటి వాటిని ఆమె అస్సలు పట్టించుకోదేదని పార్థిబన్ తేల్చేశారు. దాంతో శ్రీకాంత్ అడ్డాల- బ్రిగిదాల రిలేషన్ వార్తలకు చెక్ పడింది. ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో బ్రిగిదా సాగా సైలెంట్‌గా షాకిచ్చారు. తాను ఒకరితో రిలేషన్‌లో ఉంటున్నానని, ప్రియుడితో ఉన్న ఫోటోను షేర్ చేశారు.

తమిళ నటుడు, యువ హీరో అనంత్ రామ్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు బ్రిగిదా. నా చిన్నప్పుడు అందమైన ప్రేమకథలు కేవలం సినిమాలలో ఉంటాయేమో అనుకునే దానిని, కానీ జీవితం నా కోసం అద్భుతమైన, అందమైన కథ రాసింది. నా ఫిలిం జర్నీలో నా లాంటి అభిరుచులు, కలలు ఉన్న అనంత్ నాకు తారసపడ్డాడు. స్నేహంతో మొదలైన మా బంధం ఇప్పుడు ప్రేమ వరకు వచ్చింది. అంతేకాదు.. మేమిద్దరం ఐ లవ్ యూ అని చెప్పుకుని వదిలేసే రకం కాదంటూ బ్రిగిదా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు బ్రిగిదా- అనంత్ రామ్ జోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పాలంటూ ఆకాంక్షిస్తున్నారు. అనంత్ రామ్ కూడా చిన్నా చితకా సినిమాలలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకునే యత్నాల్లో ఉన్నాడు.




# హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్ సందడి.. నయనతార ఎంట్రీతో పెరిగిన అంచనాలు!




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'హంజ63' షూటింగ్ ఈ వారమే హైదరాబాద్‌లో మొదలు కానుంది. ఈ భారీ షెడ్యూల్ కోసం దర్శకుడు వంశీ పైడిపల్లి ఇప్పటికే నగరంలోని కీలక లొకేషన్లను ఫైనలైజ్ చేశారు. సల్మాన్ రాక కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తమ నగరంలోనే ఇంత పెద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానిక సినీ ప్రియులు ఖుషీ అవుతున్నారు. షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేసిన చిత్ర యూనిట్, ఈ వారాంతంలో పనులన్నీ పూర్తి చేసింది. ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతార తన బిజీ కాల్ షీట్ నుంచి ప్రత్యేకంగా డేట్స్ కేటాయించారు. ఆమె రాకతో ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ వాల్యూ పెరిగింది. షూటింగ్ స్పాట్స్ దగ్గర ఫ్యాన్స్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు కూడా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. హీరోయిన్ డేట్స్ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు ఈ అప్‌డేట్‌తో తెరపడింది.

నగరంలోని ఐకానిక్ లొకేషన్లతో పాటు ప్రైవేట్ స్టూడియోల్లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనుంది. సల్మాన్ ఖాన్ లుక్ లీక్ అవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. సినిమా ఫస్ట్ హాఫ్‌కు ఈ షెడ్యూల్ వెన్నెముక లాంటిదని తెలుస్తోంది. ఇప్పటికే స్టంట్ కోఆర్డినేటర్లు, నటీనటులు హైదరాబాద్ చేరుకుని రిహార్సల్స్ మొదలుపెట్టేశారు. షూటింగ్ కోసం సిద్ధమైన నయనతార సల్మాన్ గ్లోబల్ స్టార్‌డమ్, వంశీ పైడిపల్లి మేకింగ్ స్టైల్ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. సౌత్ ఇండియన్ నేటివిటీ మిస్ అవ్వకుండా మేకర్స్ ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా డిజైన్ చేస్తున్నారు. సల్మాన్-నయనతార జోడీ మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ కాంబినేషన్ సౌత్ మార్కెట్‌లో సినిమాకు భారీ ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. నయనతార ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. లోకల్ టెక్నీషియన్లతో సందడి సినిమాకు పక్కా రీజినల్ ఫ్లేవర్ తీసుకురావడానికి చాలా మంది తెలుగు టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. వంశీ పైడిపల్లి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

# ఆల్ఫా బాక్సాఫీస్ రేస్ ప్రారంభం.. అడ్వాన్స్ బుకింగ్ రెస్పాన్స్ ఎలా ఉందంటే?




బాలీవుడ్ యువ హీరోయిన్లు ఆలియా భట్, శర్వరీ వాఘ్ తమ కొత్త సినిమా 'ఆల్ఫా'తో బాక్సాఫీస్ వద్ద యాక్షన్ మోత మోగించడానికి సిద్ధమయ్యారు. జూన్ 26, 27 తేదీల్లో విడుదలైన కొత్త ప్రోమోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. జులై 3న విడుదల కానున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త మలుపుగా నిలవనుంది.

ఈ సినిమాలో ఆలియా, శర్వరీ అత్యంత కఠినమైన పోరాట దృశ్యాల్లో నటించారు. ఒక సూపర్ స్పై పాత్ర కోసం ఆలియా భట్ ఎంతో కష్టపడి శిక్షణ తీసుకుంది. శర్వరీతో కలిసి ఆమె చేసే హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్‌ను ఈ చిత్రం భారీగా ఆకట్టుకోనుంది.

ఆల్ఫా అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్.. ఇండియా వైడ్ రిలీజ్ డీటెయిల్స్

జులై 3న థియేటర్లలో ఈ సినిమా సందడి మొదలుకానుంది. ఇప్పటికే బుక్‌మైషో, పీవీఆర్ వంటి యాప్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ అలర్ట్స్ కనిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్ల కోసం ఫ్యాన్స్ అప్పుడే పోటీ పడుతున్నారు. మెట్రో నగరాలతో పాటు టైర్-2 సిటీల్లోనూ ఈ సినిమాపై భారీ హైప్ కనిపిస్తోంది.

ఆలియా భట్ 'ఆల్ఫా' తెలుగు వెర్షన్.. ఏపీ, తెలంగాణ స్క్రీన్ అప్‌డేట్స్

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హిందీతో పాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా భారీ ఎత్తున విడుదల కానుంది. హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాల్లో ఐమాక్స్ , పీఎక్స్‌ఎల్ వంటి ప్రీమియం స్క్రీన్లలో ఈ సినిమాను వీక్షించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రేక్షకులకు వరల్డ్ క్లాస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నారు.

ఆల్ఫా యాక్షన్ డిజైన్.. స్పై యూనివర్స్‌లో సరికొత్త ప్రయోగం

పఠాన్, టైగర్ సిరీస్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల బాటలోనే 'ఆల్ఫా' కూడా రూపొందింది. అయితే, మహిళా స్పైల కోణంలో కథను నడిపించడం ఈ సినిమా ప్రత్యేకత. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, ఖరీదైన స్టంట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఏడాది గ్లోబల్ లెవల్లో స్పై జానర్ సినిమాలకు ఈ చిత్రం కొత్త ఊపునిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆల్ఫా ఇన్‌స్టాగ్రామ్ ప్రోమోలు.. అప్‌డేట్స్ మిస్ అవ్వకండి

మంచి సీట్లు మిస్ అవ్వకుండా ఉండాలంటే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో టికెట్ రిమైండర్లు సెట్ చేసుకోవడం మంచిది. లేటెస్ట్ అప్‌డేట్స్, సాంగ్ రిలీజ్ వివరాలు, బిహైండ్ ది సీన్స్ వీడియోల కోసం ఆలియా భట్ అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని ఫాలో అవ్వండి. సినిమా రిలీజ్ కంటే ముందే ఎక్స్‌క్లూజివ్ విషయాలను తెలుసుకోవడానికి ఇది ఫ్యాన్స్‌కు మంచి అవకాశం.

# ది బాయ్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

మర్డర్ కేసులో జైలు శిక్ష అనుభవించిన మేరి లుకా (ఫర్జానా పాలథింగల్) జైలులోనే బిడ్డకు జన్మనిస్తుంది. శిక్షాకాలం పూర్తయిన తర్వాత కొడుకు వాసుదేవ్ (ఆదిశేషన్ కేఆర్)తో కలిసి బయటకు వస్తుంది. తమ ఐడెంటిటీ గురించి తెలియకుండా జాగ్రత్త పడుతూ పలు ప్రదేశాల్లో తలదాచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలో ఓ వృద్దురాలి సంరక్షణగా చేరుతుంది. అయితే తన కుటుంబానికి దూరంగా బతుకుతున్న వృద్దురాలి కోరిక మేరకు చనిపోయిన తర్వాత ఆమె పార్థీవ దేహాన్ని తన ఇంటిలోనే పాతిపెడుతుంది. ఈ విషయం తెలుసుకొన్న కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేరిని అరెస్ట్ చేస్తారు. ఆ సమయంలో వాసుదేవ్ స్కూల్ వెళ్లడంతో తల్లి నుంచి విడిపోతాడు

మేరీ లుకా ఏ పరిస్థితుల్లో హత్య కేసులో ఇరుక్కొన్నది? మారు పేర్లతో తల్లి కొడుకులు ఎందుకు రహస్య జీవితాన్ని కొనసాగించారు? తమ గతం గురించి కొడుకు ఎలాంటి కథలు చెప్పింది? తల్లికి కొడుకు ఎలా అండగా నిలుస్తాడు? తల్లితో విడిపోయిన తర్వాత వాసుదేవ్ పరిస్థితి ఏమిటి? వాసుదేవ్ ఎలా పెరిగాడు? తల్లిని వెతకడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తల్లి ఆచూకీ కోసం ఎవరెవర్నీ కలిశాడు? వాసుదేవ్ లైఫ్‌లో అబ్బాస్ (టొవినో థామస్) పాత్ర ఏమిటి? తల్లి, కొడుకు ఎలా కలిశారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ.

తల్లి, కొడుకుల రహస్య ప్రయాణం, ఐడెంటిటీ తెలియకుండా జాగ్రత్త పడటమనే అంశాలతో కథ చాలా స్లోగా సాగుతుంది. ఈ సినిమా సన్నివేశాల్లో డీటెయిలిటీ ఎక్కువ కావడంతో సినిమా కొంత డాక్యుమెంటరీ టచ్ అనిపిస్తుంది. కాకపోతే 70 ఏళ్ల వృద్దురాలి క్యారెక్టర్ కథలోకి వచ్చిన తర్వాత కొంత ఫన్‌తో సాగడం ఫీల్‌గుడ్‌గా అనిపిస్తుంది. తల్లి, కొడుకులు విడిపోయిన తర్వాత స్టోరీలో ఎమోషన్స్, సెంటిమెంట్ అంశాలు ఎలివేట్ అయ్యేలా చిదంబరం సినిమాను తెరకెక్కించారు. టొవినో థామస్ అతిథి పాత్రలో కనిపించినప్పటికీ.. సినిమా కథకు అంతగా ఉపయోగపడేలా కనిపించదు. కాకపోతే భావోద్వేగంతో సాగే సినిమాగా ఓ హానెస్ట్ అటెంప్ట్ కనిపిస్తుంది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమాగా హృదయాలను టచ్ చేస్తుంది. ఈ సినిమాను కొంత ఓపికగా చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. ఫర్జానా, ఆదిశేషన్ ఇద్దరు మాత్రమే సినిమాను నిలబెట్టారని చెప్పవచ్చు. వారు తమ పాత్రల్లో జీవించడంతో ప్రతీ సన్నివేశం బాగా పండింది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌ను ఫర్జానా చాలా సులభంగా, అలవోకగా పోషించారు. చిన్నవాడైనా పిల్లాడు తన వయసుకు మించిన పరిణతితో ఆకట్టుకొన్నారు. మిగితా పాత్రల్లో కనిపించిన వారు తమ క్యారెక్టర్ల డెప్త్ మేరకు ఫర్వాలేదనిపించారు. ఈ సినిమాకు ప్రధానంగా సినిమాటోగ్రఫి, మ్యూజిక్ పూర్తిస్థాయిలో సపోర్టుగా నిలిచాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోరు సన్నివేశాలను ఎమోషనల్‌గా మార్చాయి. ఆటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో సాగే సినిమా కావడంతో పల్లె, అడవి అందాలను చక్కగా కెమెరాలో బంధించారు. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాలను రూపొందించే కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ తొలి ప్రయత్నంగా కంటెంట్ ప్రధానమైన సినిమాతో రావడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే మంచి ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను అందించారు. చైల్డ్ డ్రామా, మదర్, సన్ రిలేషన్స్, సైకాలజీ సర్వైవల్ థ్రిల్లర్స్ చూడాలనుకొనే వారికి బాలన్: ది బాయ్ చక్కటి ఆప్షన్. కాకపోతే కొంత ఓపికగా చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com